# దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా రోబోటిక్స్ తో మోకీలు మార్పిడి

ఇంతకు ముందు కీలు మార్పిడి శస్త్రచికిత్సల గురించి ఎన్నో వ్యాసాలు ప్రచురించడం జరిగింది. వివిధ రకాల ఇంప్లాంట్‌లను నిర్ధేశించడం నుండి కంప్యూటర్ నావిగేషన్ సహాయంతో చేసే కీలు మార్పిడి శస్త్రచికిత్సల వరకు సాంకేతికంగా అభివృద్ధి చెందడం జరిగింది.

ఎక్కువ కాలం మన్నే ఇంప్లాంట్‌లకు డిమాండ్ రోజు రోజుకి ఎక్కువ అవుతున్న ఈ సమయంలో కీలు మార్పిడి శస్త్రచికిత్సా విధానంలో ఒక కొత్త శకం గా చెప్పుకోగలిగే రోబోటిక్స్ విధానం అడుగుపెట్టింది.




డా॥ కీర్తి పాలడుగు
కీలు మార్పిడి, ఆర్థరోస్కోపి మరియు ట్రామా సర్జన్,
శ్రీకర హాస్పిటల్స్
ఫోన్: 91000 49797

అతి తక్కువ కండకోత వల్ల మృదు కణజాలాన్ని ఖచ్చితమైన విధంగా సమతౌల్యపరచడం వల్ల పేషెంటుకు నొప్పి తక్కువగా ఉండడం, త్వరగా కోలుకోవడం అనేవి సాంప్రదాయ పద్ధతిలో చేసే శస్త్రచికిత్సల కంటే ఈ రోబోటిక్స్ పద్ధతిలో చేయడం వల్ల మరింత మెరుగైందని చెప్పవచ్చు.

**రోబోటిక్స్ వల్ల ప్రయోజనాలు:**

- చిన్న గాయం, తక్కువ నొప్పి
- సహజమైన మోకీలు అనే భావన
- తక్కువ రక్తస్రావం
- ఇంప్లాంట్ మన్నికలో పెరుగుదల
- హాస్పిటల్ లో ఎక్కువ రోజులు ఉండకపోవడం, త్వరగా కోలుకోవడం



ఎముక యొక్క పాడయిన భాగాన్ని ఖచ్చితంగా గుర్తించి, అవసరమైన వరకే, కేవలం పాడయిన భాగాన్ని మాత్రమే తీయడంలో ఈ రోబోటిక్స్ సహాయపడుతుంది. ఇంప్లాంట్ యొక్క పరిమాణం ఖచ్చితంగా బేరీజు వేసి ఖచ్చితమైన స్థానంలో అమర్చడం వలన ఈ రోబోటిక్స్ శస్త్రచికిత్సల వల్ల మెరుగైన ఫలితం సాధించవచ్చు. ఈ పద్ధతి అత్యంత ఆధునికమైన, అత్యంత విలువైన కీలు మార్పిడిని అందిస్తుంది. అనగా మోకాలు పునర్నిర్మాణం జరిగిన విధంగా, ఇంప్లాంట్ ఎక్కువకాలం మన్నడం వలన పేషెంటు పూర్వ స్థితికి చేరుకోగలరు.

మనందరికి తెలిసిన విధంగా టెక్నాలజి మరియు వైద్యం అనేవి దినదినాభివృద్ధి చెందుతున్న వ్యవస్థలు. టెక్నాలజి మరియు జీవిత సంరక్షణ అనుసంధానంలో ఇనుమడింపబడిన రోబోటిక్స్ శస్త్రచికిత్సలు ఖచ్చితమైన ఫలితాలు సాధించడంలో ఇంతకు ముందు వాటికంటే ఎంతో ఉన్నతమైనవి.

ఆంకాలజి(క్యాన్సర్), న్యూరో సర్జరి, గ్యాస్ట్రోఎంట్రాలజి విభాగాలలో కూడా ఈ రోబోటిక్స్ విధానం వల్ల మంచి ఫలితాలు రావడం జరిగింది.

వయసు పైబడిన వారిలో ఈ కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు అనేవి అత్యంత విజయవంతంగా, జీవితాన్ని మార్చే విధంగా ఉండడానికి రోబోటిక్ ఇంజనీర్లు మరియు సర్జన్లు కలిసి పనిచేయడం 2010 నుండి ప్రారంభించారు. 2012 నుండి తొలిసారి FDA అనుమతి పొంది వార్తల్లో నిలచింది. క్రమంగా కీలు మార్పిడి శస్త్రచికిత్సలో రోబోటిక్స్ విధానం అనేది ఒక విప్లవంగా ముందుకు సాగుతుంది.

ఎముక మృదులాస్థిని కత్తిరించడంలో ఈ రోబోటిక్స్ అత్యంత కీలక పాత్రను పోషిస్తుంది. కేవలం పాడయిన మృదులాస్థిని మాత్రమే తొలగించి ఆరోగ్యంగా ఉన్న మృదులాస్థికి కనీసం ఒక మిల్లిమీటర్ కూడా నష్టం లేకుండా ఎంత వరకు కట్ చేయాలో ఖచ్చితంగా అంతే కట్ చేయడం జరుగుతుంది.

చేతితో పట్టుకుని చేసే ఈ రోబోటిక్స్ వ్యవస్థలో ఒకసారి మోకాలు కీలు యొక్క పూర్తి స్థితిని నమోదు చేసుకుని దాని ప్రకారం ఎముక యొక్క పాడయిన ప్రదేశం మాత్రమే తొలగిస్తుంది.

ఆర్థోపెడిక్స్ రంగంలో నూతన సాంకేతికతను సమాజానికి అందించడంలో శ్రీకర ఎప్పుడూ ముందుంటుంది. ఇంకా ఆక్సీనియం శస్త్రచికిత్సలు అత్యధికంగా నిర్వహించిన హాస్పిటల్ గా గుర్తించబడడం గర్వకారణం. దీని వెనుక మీరు మాపై ఉంచిన నమ్మకం, తోడ్పాటు తిరిగి మీకు మెరుగైన వైద్యం ద్వారా మీకు అందించాలని, మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తున్నాం.

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ముఖ్యంగా పేషెంటులకు, మేము దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటి రోబోటిక్స్‌ను పరిచయం చేయడం జరిగిందని ప్రకటించడం సంతోషకరం.